

## శివయ్యకు భానుడి అలంకరణ

శ్రీకాళహస్తి, మే 5 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా జెట్టిపాళెంలో వెలసి ఉన్న చక్రేశ్వరస్వామి ఆలయంలో వెలసిన స్వామివారికి అర్చకులు పరమేశ్వరయ్య ఆధ్వర్యంలో సూర్యభగవానుడి అలంకరణ చేపట్టారు. ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు,పూజలు నిర్వహించి అలంకరణ చేపట్టారు. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.


# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త






## రేపు శ్రీ తిరుపతి గంగమ్మ జాతర చాటింపు

కుప్పం, మే 5 ప్రభాతవార్త



జిల్లాలో ప్రసిద్ధి చెందిన కుప్పం శ్రీ తిరుపతి గంగమాంబ అమ్మవారి జాతరకు సంబంధించి మంగళవారం అర్ధరాత్రి 12గంటలకు చాటింపు వేయనున్నట్లు ఆలయ ఇఒ చలపతి, అధికారులు భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాత్రి చాటింపు వేయడం జరుగు తుందన్నారు. ఈ నెల15నుంచి జాతర ఉత్సవాలు మొదలు కానున్నాయి. 20వతేది శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మ అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం, 21న శ్రీ తిరుపతి గంగమ్మ వారి శిరస్సు ఊరేగింపు, 22న శ్రీ తిరుపతి గంగమ్మ వారి విశ్వరూప దర్శనంతో జాతర ముగుస్తుందని తెలిపారు. జాతరకు సంబంధించి ఇతరులు ఎవరూ డొనేషన్లు వసూలు చేయ రాదన్నారు. భక్తులు అమ్మవారికి చెల్లించే ముడుపులు, కానుకలు ఆలయంలోని హుండీల్లో వేయాలని వారు కోరారు.

### ఎన్నికల ప్రచారానికి

## 'భానుడి' బ్రేక్...!

చౌడేపల్లి, మే 5 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలకు రోజులు దగ్గర పడుతుండటంతో రాజకీయపార్టీల ప్రచా రాలు ఊపందుకున్నాయి.అయితే రోజు రోజుకూ భానుడు ప్రతాపం చూపిస్తుండ టంతో ప్రచారాలకు బ్రేక్ పడుతున్నాయి. ఎన్నికల్లో పోటీలో వున్న అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు,మద్ధతుదార్లు ప్రచారాల్లో జోరు చూపిస్తున్నారు. ఉదయాన్నే మధ్యాహ్నం ఎండవుండటంతో ఉక్కపోతకు ఇబ్బందులు పడుతున్నారు. సూరీడు పుట్టకముందే కొందరు గ్రామాల్లో దర్శనమిస్తున్నారు. మరికొందరు ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు నిద్రలేపి మరీ అభ్యర్థిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రాత్రంతా దోమల మోత, ఉక్కపోతకు లోనై ఉదయాన్నే చల్లటి వాతావరణం కోసం పొలాలబాట పడుతున్నారు. దీంతో పల్లెసీమలు బోసిపోయి కనిపిస్తున్నాయి. ఇళ్ళకు కాపలా కాస్తున్న వృద్ధులు, పిల్లలకు కరపత్రాలివ్వడం, తాళాలు వేయబడ్డ ఇళ్ళల్లో పార్టీల మేనిఫెస్టో పత్రాలేసి అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు, మద్ధతు దారులు వెనుతిరుగుతున్నారు. మరికొందరు ఏకంగా పొలాల వద్దకు వెళ్ళి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఉదయం 11గంటలుదాటితే ఎండ తీవ్రత అధికంగా వుండటంతో ప్రచారానికి తెరదించుతున్నారు. రాత్రిళ్ళు అందరూ ఇళ్ళకు చేరుకొంటున్నారు కాబట్టి ఆసమయాన్ని అభ్యర్థులు చక్కగా వినియోగించు కొంటున్నారు. రాత్రి 10గంటలు దాటినా ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు పడరానిపాట్లు పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భనుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో అభ్యర్థులు దిక్కు తోచని స్థితిలో పడ్డారు.

# పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో ఉల్లంఘనలు

### జూనియర్ కళాశాల వద్ద ఉద్రిక్తత - టిడిపి,వైకాపాల మధ్య స్వల్ప ఘర్షణ

పలమనేరు,మే 5,ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వజూనియర్ కళాశాలవద్ద స్వల్ప పాటి ఉద్రిక్తత నెలకొంది. ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను అధికారులు నిర్వహించారు.ఈ క్రమంలో కళాశాల సమీపంతో వైకాపా,టిడిపి నాయకులు అధికసంఖ్యలో గుమికూడగా పోలీసులు వారిని కళాశాల నుండి సూమారు 100 మీటర్లు దూరం పార్టీ శ్రేణులు ఉండాలని సూచించారు.అయితే వైకాపా ప్రచార వాహనం కళాశాల వద్ద హల్‌చల్ చేసింది.కొందరు వైకాపానాయకులు కళాశాల సమీపంలోనే వైకాపా కండూవ వేసుకుని ద్విచక్రవాహనంలో పలుమార్లు తిరుగుతుండగా అక్కడి పోలీ సులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తు మరోమారు కళాశాల సమీపంలో తిరిగే ప్రయత్నం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించడంతో వారు వెనుదిరిగారు.వైకాపా నాయకులను మాత్రం కళాశాలముందు వరకు అనుమతించి తమను అనుమ తించకపోవడం సరికాదని టిడిపి శ్రేణులు పోలీసుల మధ్య కొద్ది సేపు వాగ్వాదం నెలకొంది.ఈ క్రమంలో ఇరుపార్టీ నాయకుల మధ్య వాగ్వాదం పెరగడంతో పోలీ సులు ఇరుపార్టీ నాయకులను కళాశాల నుండి ఎన్నికల అధికారులు నిర్ణయించిన దూరంలో ఉండాలని వారిని పంపే ప్రయత్నంలో ఉద్రిక్తత నెలకొంది.భారీ సంఖ్యలో పోలీసులుఘటనాస్థలం నుండి ఇరు పార్టీ నాయకులను పంపివేశారు.



పోలీసులు,టిడిపి నాయకుల మధ్య వాగ్వాదం దృశ్యం

## తప్పని నిరీక్షణ - అధికారుల అలసత్వం

### ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎదురుచూపు
### మంచినీళ్ళకు దిక్కులేని స్కిట్ కళాశాల



తొట్టంబేడు, మే 5 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఈనెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్‌కు సన్నాహాలు జరిగాయి. స్థానిక స్కిట్ కళాశాలలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6గంట లవరకు ప్రారంభవ్వాల్సి ఉండగా ఉదయం ఓటు హక్కును వినియోగించుకునే ఉద్యోగ, ఉపాధ్యాయులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. ఆదివారం స్కిట్ కళాశా లలో పోస్టల్ ఓటింగ్‌ను ఏర్పాటు చేశారు.ఉదయం 9గంటల నుంచి రాత్రి 7గంటల వరకు పోలింగ్ జరిగింది. పోస్టల్‌బ్యాలెట్ ద్వారా ఓటు వేయాల్సిన వారు లోపలికి వెళ్ళిన వారు తిరిగి మ ద్యాహ్నాం 4గంటలకు బయటకు వచ్చారు. ఈనేపథ్యంలో సెక్టార్ అధికారులు ఇవిఎం మిషన్లు మెరాయించడంతో వాటని సిద్ధం చేసేందుకు సుమారు రెండుగంటల సమయం పట్టింది. నియోజకవర్గంలో మొత్తం 293పోలింగ్‌బూత్‌లు ఉన్నాయి. అధికారులు ఓటర్లకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు. తెలుగుదేశంపార్టీ ఎంఎల్‌ఏ అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి ఓటర్ల కష్టాలు తెలుసుకుని వారికి మంచినీటి సదుపాయంతో పాటు భోజనాలు ఏర్పాటు చేశారు. మొత్తం 2367 మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోగా తొలిరోజు 1561 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నట్లు సమాచారం. ఇకఅత్యవసర సర్వీసుల్లో భాగంగా36మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండుటెండలో వచ్చిన వారికి కనీసం మంచినీటి సదుపాయం కల్పించకపోవడం శోచనీయం అని పలువురు పోస్టల్‌బ్యాలెట్‌ను వినియోగించుకున్న అభ్యర్థులు తెలిపారు. ఓవైపు వైకాపా ఎంఎల్‌ఏ అభ్యర్థి బియ్యపు మధుసూధన్‌రెడ్డి, వారి అనుచరులు ఉండగా మరోవైపు తెదేపా అభ్యర్థి బొజ్జలసుధీర్‌రెడ్డి, ఆయన సతీమణి రిషితారెడ్డిలు ఉన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన అభ్యర్థుల నుంచి వారి ఆధార్‌కార్డు, ఓటరు కార్డుతో పాటు వారు ఉద్యోగం చేస్తున్న ఐడికార్డు చూపిస్తే కానీ పోలీసులు లోపలికి పంపలేదు. డిఎస్పీ ఉమామహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సిఐలు నరసింహరావు, అజయ్‌కుమార్, రారాజు, ఎస్ఐలు, ప్రత్యేక పోలీసు బలగాలు బందోబస్తును నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తయింది. మరోరెండు రోజులు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగనుంది. అధికారులు స్పందించి ఓటర్లకు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆగి ఉన్న లారీని మరొక లారీ ఢీ



ప్రమాదంలో నుజ్జైన లారీ, ఇన్‌సెట్‌లో మృతి చెందిన లారీ డ్రైవర్ (ఫైల్‌పోటో)

పాకాల, మే 5, ప్రభాతవార్త

ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరొక లారీ ఢీకొనడంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఆదివారం స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిపై సూళ్లూరుపేట నుంచి చెప్పుల లోడుతో మైసూర్‌కు వెళ్తున్న లారీ శంఖంపల్లి వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో వెనుక నుంచి గుద్దిన లారీ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. 108 అంబులెన్సులో తిరుపతి రుయా ఆసుపత్రిలోకి తరలిస్తూ ఉండగా మార్గమధ్యలో చనిపోయాడు. నిబంధనలు పాటించకుండా రోడ్డుపై వారిని ఆపడం వల్లనే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## అమ్మవారి సన్నిధానంలో ఆగిన గుండె

### -క్యూలైన్‌లో కుప్పకూలిన భక్తుడు

బోయకొండ(చౌడేపల్లి), మే 5 ప్రభాతవార్త



మృతుడు మల్లికార్జునరెడ్డి (ఫైల్‌పోటో)

శక్తిస్వరూపిణీ బోయకొండలో అపశృతి చోటు చేసుకొంది. క్యూలైన్‌లో వెళుతున్న భక్తుడు గర్భాలయంలోకి వెళుతున్న తరణంలో కుప్పకూలి మరణించాడు. మృతుని కుటుంబ సభ్యుడు చంద్ర కథనం మేరకు... పుంగనూరు మండలం ఏటవాకిలికి చెందిన మల్లికార్జునరెడ్డి(45) అమ్మ వారికి మొక్కుబడి చేసుకున్న క్రమంలో ఆదివారం బంధువులతో కలసి బోయకొండకు వచ్చారు. పెద్దభోగము అయిన తర్వాత గంగమ్మ దర్శనార్థం క్యూలైన్‌లోకి వెళ్ళాడు. అసలే గుండెజబ్బుతో బాధపడుతున్న మల్లికార్జునరెడ్డికి వేసవి ఉక్కపోత తోడు కావడంతో అమ్మవారి సన్నిధానంలోకి వెళుతున్న సమయంలో కుప్పకూలి పోయాడు. గుర్తించిన కుటుంబ సభ్యుడు చంద్ర తన భుజాలపై వేసుకొని క్యూలైన్‌లో అతికష్టం మీద బయటకు తెచ్చాడు. అక్కడి నుంచి కొండ కిందకు తీసుకొచ్చి 108సేవల ద్వారా మదనపల్లి ఏరియా అసుపత్రికి తరలించారు.అయితే అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు దృవీకరించారు.

## 7,8 తేదీ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

### - జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్

తిరుచానూరు, మే 5 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్

ఎన్నికల విధుల్లో ఉండిజిల్లాలో ఓటు హక్కు కలిగి మే 1 నాటికి ఫారం 12లో దరఖాస్తు చేసుకోలేక పోయి, సంబంధిత నియోజకవర్గంలో ఓటు నమోదు గల వారికి నియోజకవర్గ ఫెసిలిటేషన్ సెంటర్‌లో మే 7,8 తేదీ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొరకు సీఈవోకార్యాలయం, విజయవాడ వారు అవకాశం కల్పించారని ఆ మేరకు ఆదేశాలు అందాయని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచిం చారు. పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న కొం దరికి కొన్ని కారణాల చేత తిరస్కరించబడిన వారు కూడా 7,8 తేదీల్లో సంబంధిత దృవ పత్రాలతో ఈ ఓటింగ్ సౌకర్యం వినియోగించుకోగలరని తెలిపారు. ఇతర జిల్లాల వారు తాము మే 1 నాటికి ఫారం 12లో పోస్టల్ బ్యాలెట్ కొరకు ఇతర కారణాల రీత్యా దరఖాస్తు చేసుకోని వారు ఎక్స్చేంజ్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోలేక పోయిన వారు తమ ఓటు ఉన్న సంబంధిత జిల్లాలోని నియోజకవర్గ ఫెసిలిటేషన్ కేంద్రంలో మే 7, 8 తేదీల్లో తమ ఓటు హక్కు కొరకు ఫారం 12 దరఖాస్తు సమర్పించి వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

### రూ.4.30 లక్షల విలువైన

## కర్నాటక మద్యం స్వాధీనం



అక్రమమద్యంతో పట్టుపడిన నిందితులతో చిత్తూరు టుటౌన్ పోలీసులు

చిత్తూరు, మే 5 ప్రభాతవార్త:

చిత్తూరు టుటౌన్ పోలీసులు 4.30 లక్షల రూపాయల విలువైన కర్నాటక అక్రమ మద్యం, ఒక వాహనంను స్వాధీనం చేసుకొని నలుగురు నిందితులను అరెస్టు చేశారు. టుటౌన్ ఇన్స్‌పెక్టర్ ఉలసయ్య వెల్లడించిన వివరాల మేరకు శంకరయ్యగుంట పరిసరాల్లో భారీగా కర్నాటక అక్రమ మద్యం సరఫరా జరుగుతుందని శనివారం రాత్రి 10 గంటలకు సమాచారం అందడంతో తనతో పాటు ఎస్ఐలు, సిబ్బంది వెళ్ళి తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ సమయంలో ఒక వాహనం నుండి ఆరు మంది వ్యక్తులు ఒక వాహనం నుండి కర్నాటక అక్రమ మద్యం బాక్స్‌లను నిల్వ వుంచడానికి అన్‌లోడ్ చేస్తూ కన్పించారన్నారు. ఈ క్రమంలో వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా వారిలో నలుగురు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారని, మిగిలిన ఇద్దరు పరారీ అయ్యారన్నారు. పోలీసులకు పట్టుబడిన కర్నాటక అక్రమ మద్యం విలువ 84 వేల రూపాయలు కాగా దీని రవాణా కోసం వినియోగించిన వాహనం విలువ రూ.2.5 లక్షలు వుంటుందన్నారు. ఈ కేసులో అరెస్టయి రిమాండ్‌కు వెళ్ళిన వారిలో ప్రకాశం జిల్లా తాళ్ళూరు మండలం రామభద్రాపురంకు చెందిన పి.సాయికృష్ణారెడ్డి(19), చిత్తూరు శంకరయ్యగుంటకు చెందిన ఆనంద్(49), చిత్తూరు శ్రీనగర్‌కాలనీకి చెందిన ఎం.నవీన్‌కుమార్(31), గుడిపాల మండలం రామాపురం గ్రామంకు చెందిన వి.భానుప్రకాష్(16)లు వున్నారన్నారు. ఈ కేసులో చిత్తూరు ఎంజిఆర్ వీధికి చెందిన పకోడా కుమార్, చిత్తూరుకు చెందిన ఆలం ఆలీలు పరారీలో వున్నారని తెలిపారు.



### పాహిమాం: పాహిమాం

## భోళాశంకర

### ఎండలను లెక్క చేయక పోటెత్తిన భక్తులు

శ్రీకాళహస్తి, మే 5 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాయానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. వేసవి వేడి పెరుగుతుంది. ఎండలు దడపుట్టిస్తున్నాయి. అయితే భక్తులు మాత్రం కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు.'పాహీమాం: పాహీమాం భోళాశంకర:' అంటూ దర్శనం కోసం పడిగాపులు పడుతున్నారు. అయితే దర్శనాలకు వచ్చిన సామాన్య జనం తిప్పలు వర్ణనాతీతంగా మారింది. భక్తుల మనోభావాలను పట్టించుకునే దిక్కులేదు. వారి తిప్పలు వారివి అన్నట్లు మారింది. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొని బాధల నుంచి విముక్తి పొందటానికి ప్రయత్నిస్తున్నారు. ఆదివారం ఈ పూజలు జరిపించుకున్న భక్తులు దర్శనాలకు తిప్పలు పడ్డారు.

**రోజుకో విధానం . . .**

ఆలయంలో అధికారులు రోజు కోక విధానం అమలు చేస్తున్నారు.కంచుగడప నుంచి ఎటు చూసినా క్యూలైన్లు ఏర్పాటు చేయటంతో గందరగోళంగా మారింది.ఈ గేట్ల మాయాజాలంతో ఎవరు ఎటు వెళ్ళాలో దర్శనాలకు అవకాశం మెంతో తెలియని స్థితి చోటు చేసుకుంది.ఇక ఆలయంలోపలకు వెళ్ళటానికి ఏర్పాటు చేసిన గేట్లునుంచి ఎవరు ఎటు వెళుతున్నారు.అంతుచిక్కని ప్రశ్న. ఎవరు విఐపిలో ఎవరు సామాన్య భక్తులో తెలియలేదు. దాంతో దళారుల దందా విచ్చల విడిగా సాగింది. గేట్ల నుంచి దళారులు తాము ఒప్పందం చేసుకున్న వారిని తీసుకెళుతుంటే సామాన్య భక్తులు పెదవి విరిచారు. ఇదే అదునుగా క్యూలైన్లలో సామాన్యభక్తుల రాకను ఆపి విఐపిలంటూ తీసుకెళ్ళటం ఆశ్చర్యపరచింది, ఈ దుస్థితితో నిత్యం భక్తుల్లో అసహనం పెరిగి క్యూలైన్లను పర్యవేక్షిస్తున్న సిబ్బందిపై తిరగబడుతున్నారు. అయితే విఐపిల ముసుగులో తమ దందాను సాగించుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణలు ప్రవేశ పెడుతున్నారు. కానీ పర్యవేక్షించే దిక్కు కరువయ్యారు. దాంతో సంస్కరణలు కేవలం ఫైళ్లకే పరిమితమౌతున్నాయి.ఇక్కడ ప్రొటోకాల్‌దర్శనాల పేరిట సాగుతున్న దర్శనాలపై విమర్శలు వ్యక్తమౌతున్నాయి.

**25 వేల మంది దర్శనం**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి సుమారు 25వేల మందిభక్తులు దర్శించుకున్నట్లు సాయంత్రం విడుదల చేసిన సమాచారంలో ఆలయాధికారులు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలను 5వేల మంది పూజలు జరిపించుకున్నట్లు ప్రకటించారు.ఉదయం నుంచి 25 వేల మంది దర్శించుకున్నట్లు ప్రకటించారు.శనీశ్వరాభిషేకాలు 6 స్వామి అమ్మవార్ల రుద్రాభిషేకాలు 70 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 31 జరిగినట్లు తెలిపారు.

### గణనాధుని సన్నిధిలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు





### ప్రియుడు ఇంటి ముందు ప్రియురాలు నిరసన

కుప్పంలో రైళ్ల స్టాపింగ్‌కై రైల్వే డిజిఎంకు వినతి 2,4 పేజీల్లో

## భరత్ సతీమణి సమక్షంలో 20 కుటుంబాలు వైకాపాలో చేరిక

కుప్పం, మే 5 ప్రభాతవార్త



గుడుపల్లె మండలం దాసిమానిపల్లి పంచా యతీ అత్తినత్తం గ్రామంలో సుమారు ఇరవై కుటుంబాలు రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్ అధ్వర్యంలో వైకాపాలో చేరారు. వీరిని ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గా పద్మిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్‌తోనే అభివృద్ధి,సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. కుప్పంలో ఎమ్మెల్యేగా భరత్ గెలుపుకు తాము కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి కృష్ణమూర్తి, ఎస్‌పిహెచ్‌బిసి డైరెక్టర్ నాగమ్మ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చేపట్టిన అభివృద్ధి పనులు.. పథకాలు ఆపేశారు

### – ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, మే 5 ప్రభాతవార్త



చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కుప్పంలో చేపట్టిన అభివృద్ధిపనులు, సంక్షేమ పథకాలను వైకాపా ప్రభుత్వ పాలనలో ఆపేశారని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం వెంకటాపురం గ్రామంలో 22కుటుంబాలు వైకాపాను వీడి ఎమ్మెల్సీ డా॥ కంచర్ల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా గ్రామంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం ప్రాంత రైతుల పంటల ఎగుమతులకు చంద్రబాబునాయుడు 100కోట్లతో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటే దాన్ని నిలిపేశారన్నారు. కుప్పంలో ఎన్టీఆర్ సుజల ద్వారా 2రూ.లకే 20లీటర్ల మంచినీటి సరఫరాకు పేరు మార్చి, ధరలు పెంచినా నీరు అందించడం లేదన్నారు. తెదేపా ప్రభుత్వం అధికారంలో రాగానే సూపర్ సిక్స్ పథకాలతో పాటు కుప్పానికి ఇరవై అంశాలతో ప్రత్యేక మేనిఫెస్టోను చంద్రబాబునాయుడు అమలు చేస్తారన్నారు. ఈసారి లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ డా॥ కంచర్ల సమక్షంలో తెదేపాలో చేరికలు

కుప్పం, మే 5 ప్రభాతవార్త



శాంతిపురం మండలం చెంగుబళ్ల పంచాయతీ సోగడ బళ్ల, రామకుప్పం మండలం నారాయణపురం తాండా గ్రామానికి చెందిన ఇరవై కుటుంబాలు ఆదివారం వైకాపాను వీడి ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో తెదేపాలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారికి ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, చంద్రబాబు కార్యదర్శి మనోహర్‌లు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కుప్పంలో రైళ్ల స్టాపింగ్‌కై రైల్వే డిజిఎంకు వినతి

కుప్పంరూరల్, మే 5 ప్రభాతవార్త



కుప్పం మీదుగా వెళ్లే మైసూరు - రామేశ్వరం, నిజాముద్దీన్, ఎర్నాకులం,హథియా రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ కేటాయించాలని కోరుతూ దక్షిణ పశ్చిమ రైల్వే డివిజన్ జనరల్ మేనేజర్ అరవింద్ శ్రీవత్సకు సాయిమాతా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు వినతిపత్రం అందించారు. అలాగే ఉదయం 9గంటలకు కుప్పం నుంచి బెంగళూరుకు పుష్పుల్ రైలు నడపాలని, కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా ప్రతి రైలుకు కుప్పంలో రెండు నిమిషాల స్టాపింగ్ కేటాయించాలని ఆయన డిజిఎంను కోరారు. కార్యక్రమంలో ఎకెపి వేలన్, ఎల్లప్ప పాల్గొన్నారు.

## దళితులను విస్మరిస్తే ఓటమి తప్పదు

### -వైఎస్సార్ ఆలయ నిర్మాణ దాత పట్నం రాజమాణిక్యం

తవణంపల్లె, మే 5 ప్రభాతవార్త:



పూతలపట్టువైకాపాఅభ్యర్థిడాక్టర్ సునీల్ కుమార్‌దళితులను కలుపుకుని పోకుండా అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తున్నారని వైఎస్సార్ వీరాభిమాని, పట్నం వైఎస్సార్ గుడి నిర్మాణ దాత పట్నం రాజమాణిక్యం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన తన స్వగ్రామం పట్నంలో దళితులతో కలసి విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ మరణానంతరం ఆయన సీఎంగా దళితుల సంక్షేమం కోసం చేసిన సేవలకు గుర్తింపుగా తన సొంత నిధులతో తన పూరింటిని పడగొట్టి వైఎస్సార్‌కు గుడి నిర్మించినట్లు తెలిపారు. అలాగే వైసీపీ ఏర్పాటైన అనంతరం పార్టీ పటిష్ట తకు నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా తిరిగానన్నారు. అయితే పుట్టుకతో వికలాంగుడైన తాను ఇప్పటి వరకు కాంగ్రెస్, వైకాపా ప్రభుత్వాల్లో ఎటువంటి ప్రభుత్వ పథకాలుపొందలేదనితెలిపారు. ప్రస్తుతఅభ్యర్థి సునీల్‌కుమార్ ఐదేళ్ళుగా ఎమ్మెల్యేగా వున్నా దళితులకు ఏనాడూ న్యాయం చేయలేదని, ప్రస్తుతం ఎన్నికల సమయంలో కూడా దళితులను కలుపుకునిపోవడం లేదని,అగ్రవర్ణాల వారికి కొమ్ముకాస్తున్నారనిఅన్నారు. ఆయనతన పద్ధతి మార్చుకోకపోతే ఓటమి తప్పదని రాజమాణిక్యం హెచ్చరించారు.

## పోస్టల్ 1507 పోస్టల్ ఓట్ల వినియోగం

పుంగనూరు,మే 5 ప్రభాతవార్త



పట్టణంలో ఆదివారం నిర్వహించిన పోస్టల్ బాలెట్ ఓటింగ్ కార్యక్రమంలో తొలి రోజు పుంగనూరు నియోజకవర్గ పరిధిలో నుంచి 1507మంది ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల విభాగం వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 2062 మందికి గానూ 1507 స్థానిక బసవ రాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ ఓటింగ్ కేంద్రంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓటింగ్‌లో పాల్గొన్నారు. సిఐ రాఘవరెడ్డి అధ్వర్యంలో కేంద్రవద్ద బందోబస్తు ఏర్పాటచేసారు. పోస్టల్ బాలెట్‌కోసం వచ్చే ఉద్యోగుల ధృవీకరణలు చూసిన తరువాతనే వారిని ఓటింగ్‌కు అనుమతించారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను వినియోగించుకున్న 720మంది ఉద్యోగులు

### – తొలిరోజు 79.29శాతం మేర ఓట్ల పోలింగ్ .. నేటి సాయంత్రం 6గంటల దాకా అవకాశం !!





కుప్పం, మే 5 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరవు తున్న ఉద్యోగులకు ఎన్నికల కమీషన్ ఆదేశాలతో ఆదివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించారు. ఉదయం 7గంటలనుంచి సాయంత్రం 6గంటల దాకా పోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్ నిర్వహించారు.కుప్పం నియోజకవర్గ పరిధిలో మొత్తం 908మంది పోస్టల్ బ్యాలెట్లకు దరఖాస్తు చేసుకోగా వారిలో 720మంది ఆదివారం తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు తెలిపారు.79.29శాతం మేర ఓట్లు పోలైనట్లు తెలిపారు. సోమవారం సైతం సాయంత్రం 6గంటల దాకా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల కోసం డిగ్రీ కాలేజ్‌లో మూడు పోలింగ్ బూత్‌లు ఏర్పాటుచేశారు. కళాశాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. పోలింగ్ కేం ద్రం బయట ఎన్నికల సరళిని ఎమ్మెల్సీలు డా॥ కంచర్ల శ్రీకాంత్, భరత్‌లు పరిశీలించారు. ప్రశాంతంగా తొలిరోజు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగిసింది.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## చేసిన మంచిని గుర్తించండి : పెద్దిరెడ్డి



పుంగనూరు,మే 5 ప్రభాతవార్త

పట్టణ గ్రామీణ ప్రాంతాలలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం సుడిగాలి పర్యటన నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన పలు వర్గాల ప్రజల సమావేశాలలో మాట్లాడారు. తొలుత ఆర్యవైశ్య సంఘస్తుల సమావేశంలో, ఆతరువాత వీరశైవ లింగాయత్ సంఘస్తుల తోనూ,సేట్‌జీల కుటుంబాలతోనూ, ముస్లింమైనార్టీల కుటుంబాలతోనూ సమావేశమయ్యారు. కరోనా సమయంలో ప్రజలను ఆదుకున్నామని, స్వంత నిధులతో పుంగనూరు,మదనపల్లిలో ఆక్సిజన్ అందించామన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,వచ్చే ఐదేళ్ళలో మరింత ప్రగతి సాధిస్తామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ బస్సుల తయారీ పరిశ్రమ తెచ్చామన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### ప్రజలందరికీ అండగా ఉంటాం : సిద్దిక్

ఎన్నికల తరువాత కూడా ప్రజలందరికీ అండగా ఉండేందుకు,వర్గాలతో పనిలేకుండా సేవలందించేందుకు జిల్లా వైకాపా మైనార్టీ నాయకుడు సిద్దిక్ అన్నారు. ఆదివారం ఆయన అధ్వర్య ంలో అన్ని వార్గల ప్రజలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిచేసేవారిని ఆదరించాలని, ఇంతవరకు జరిగిన అభివృద్ధి పనులు గుర్తుంచుకోవాలన్నారు.

## తెలుగుదేశంలో చేరిక

కార్వేటినగరం,మే 5 ప్రభాతవార్త:



మండలపరిధిలోని గోపిశెట్టిపల్లెకు చెందినసమాజసేవకుడు పళణిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సుమారు 300మంది తెలుగుదేశంలో చేరారు. బెంగుళూ రులో స్థిరపడ్డ పళణిరెడ్డి రెండురోజుల క్రితం తెలుగదేశంలో చేరారు. ఇందులో భాగంగా ఆదివారం జిడినెల్లూరు నియోజకవర్గ పరిధి నుండి బెంగుళూరులో స్థిరపడ్డ యువకులు,ఉద్యోగులు సుమారు 300మంది పళణిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

## అప్పులు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య



చౌడేపల్లి, మే 5 ప్రభాతవార్త

చేసిన అప్పులు తీర్చలేక ఓ వ్యక్తి ఉరేసుకొని మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకొంది. పోలీసులకథనం మేరకు..పుదిపట్ల పంచాయతీ మిట్టూరుకు చెందిన యల్లప్ప(48) పుదిపట్లలో సెలూన్ నిర్వహించుకొంటూ జీవిస్తున్నాడు. పిల్లల చదువులు, ఇంటి నిర్మాణం కోసం పలుచోట్ల అప్పులు చేసాడు. అప్పులు ఎలా కట్టాలని అతనిలో భయం నెలకొనింది. ఈక్రమంలో ఈనెల 4న రాత్రి తన కుమార్తెతో ఇంటి నుంచి గ్రామానికి సమీపంలోని పొలాల్లోకి వచ్చాడు. తాను ఇక్కడే ఉంటాననీ,అమ్మ,నాన్నమ్మలను తీసుకురావాలని కుమార్తెను ఇంటికి పంపాడు. అటునుంచి పుదిపట్ల సెలూన్‌కు వచ్చి దుకాణానికి వున్న రేకులషెడ్డుకు ఉరేసుకొని మృతి చెందాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తెదేపా సీనియర్ నేత మృతి ..దేశం నేతల సంతాపం

కుప్పంరూరల్, మే 5 ప్రభాతవార్త



మండలంలోని కంగుంది పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత భీమప్ప అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన మృతి పట్ల తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. భీమప్ప మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనశేఖర్, మాజీ సర్పంచ్ లోకేష్, పార్టీ అధ్యక్షుడు షరీఫ్, యూనిట్ ఇన్‌చార్జ్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## కురుగొండ్ల ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక

వెంకటగిరి టౌన్, మే 5, ప్రభాతవార్త



వైకాపాకు చెందిన పలువురు నాయకులు టిడిపి అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యం లో తెలుగుదేశంలో చేరారు. చింతకుంట గ్రామానికి చెందిన వైసిపి నేత కోటేశ్వరరావు పలువురు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా కురుగొండ్ల మాట్లాడుతూ పోస్టల్‌బ్యాలెట్ కేంద్రాలలో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. ఉదయం 9 గంటలకి పది గంటల వరకు బ్యాలెట్ పేపర్లు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం తీరు బాగాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి జి. నాగేశ్వర రావు, మాజీ ఏఎంసి ఛైర్మన్ రాజేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రమౌళి రెడ్డి, తదితర నాయకులు ఉన్నారు.

## ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

వెంకటగిరి టౌన్, మే 5, ప్రభాతవార్త



ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు విశ్వదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 9 గంటలకు మొదలు కావాల్సి న పోలింగ్ బ్యాలెట్ పేపర్లు ఇవ్వని కారణంగా 10 గంటలకు ఇచ్చి నట్లు దీంతో గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారం భమైందని ఉద్యోగులు వాపోయారు. ఉద్యోగుల కోసం ఏడు పోలింగ్ కేంద్రాలను కళాశాలలో ఏర్పాటు చేశారు. 1786 మంది ఉద్యోగులు రెండు రోజులు పాటు ఓటు హక్కు వినియోగిం చాల్సి ఉంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్యోగులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రిటర్నింగ్ అధికారి ధ్యాన చంద్ర తెలిపారు. పోలింగ్ సకాలంలోనేప్రారంభమైందని ఆర్ఓ ఖండించారు. పోలింగ్ కేంద్రాల వద్ద టిడిపి, వైసిపి అభ్యర్థులు కురుగొండ్ల రామకృష్ణ, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిలు పోలింగ్ సరళిని పరిశీ లించారు. రాజకీయ పార్టీ నాయకులు పోలింగ్ కేంద్రం ఆవరణలో గుంపులు గుంపులుగా చేరారు. ప్రశాం తంగా పోలింగ్ మొదటి రోజు ముగిసింది. సిఐ సంగమేశ్వర రావు సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అభివృద్ధి చేసి చూపిస్తా : నేదురుమల్లి



బాలాయపల్లి, మే 5, ప్రభాతవార్త

తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని వైసిపి అభ్యర్థి నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి తెలిపారు. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి భవనంలో ఆయన బాలాయ పల్లి మండలం నాయకులతో సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. సమావేశంలో ఎంపిపి భాస్కర్ రెడ్డి మాజీ ఏఎంసి ఛైర్మన్ మధుసూధన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి ప్రచార విభాగం రాష్ట్ర మహిళా నాయకురాలు దేవిక చౌదరి, రంగనాథం, నాయకులు పాల్గొన్నారు.

### డక్కిలిలో రోడ్‌షో

డక్కిలిలో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల సమయంలో అలివికాని హామీలను చంద్రబాబు నాయుడు ఇస్తారని ఎన్నికల అనంతరం గాలికి వదిలి వేస్తారని ఆరోపించారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చినట్లు తెలిపారు. సిఎం జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 200 కుటుంబాలు టిడిపిలో చేరిక



**వాకాడు, మే 5, ప్రభాతవార్త** తీర ప్రాంత గ్రామాలు అయిన పూడిరాయి దొరువు, నిడిగుర్తి పంచాయితీ గ్రామా లలోని ఆదివారం 200 కుటుంబాలు వైసిపి నుండి గూడూరు టిడిపి అభ్యర్థి సునీల్‌కుమార్ మాట్లాడుతూ కుంచా విజయరత్నంతో పాటు ఆయన అనుచరులుకూడాటిడిపిలో చేరడం అభినందనీ యమన్నారు. అదే విధంగా పూడి రాయి దొరువు పంచాయితీ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి నివాసంలో రాజగోపాల్ రెడ్డి అనుచరులు వందలాది వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, పరిశీలకులు శివ కోటారెడ్డి,దువ్వూరు మధుసూ ధన్‌రెడ్డి, చిల్లకూరుదశరథ రామిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యురాలు ప్రమీల, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, చిరంజీవి,సునీత,కవిత,తీపలపూడిరమణయ్య,బుజ్జిగేంద్రరావు, సంపత్ కుమార్, మల్లాపు ధనుంజయ,చరణ్ రెడ్డి, కోట శ్రీనివాసులు, అన్నమేటి చంద్రయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

గూడూరు, మే 5, ప్రభాతవార్త



గూడూరులోని త్యాగరాజావీధిలోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానములో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్ అండ్ ఆంధ్ర మహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాం గులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్ర మహిళ మండలి అధ్యక్షు రాలు డా. రోహినమ్మ విచ్చేసి దివ్యంగులకి సరుకులు అందజే సారు. ఈ కార్యక్రమానికి దాతగా సభ్యురాలు విరజారెడ్డి 5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు శశిరేఖా, ఎస్ లక్ష్మీ, రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, మెదురు శ్రీనివాసాచారి, పల్లం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

### ఓటు హక్కు వినియోగించుకున్న 1078 మంది ఉద్యోగులు

గూడూరు, మే 5, ప్రభాతవార్త




సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ విధులకు హాజరయ్యే ఉద్యోగులకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. గూడూరులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ లో 1078మంది ఉద్యోగులు ఓటుహక్కువినియోగించుకున్నారు. అక్కడ ఎలాంటి ప్రచారాలు జరగకుండా ఉండేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఓటు వేసే ఉద్యోగుల వివరాలు పరిశీలించినతరువాతే వారిని కేంద్రానికి అను మతించారు. స్థానిక డిఎస్పీసూర్యనారాయణరెడ్డి ఏర్పాట్లు పరిశీలించారు.

## వైకాపాలో చేరిన తెదేపా నాయకులు

కోట,మే 5 ప్రభాతవార్త



కోట మండలం ఊనుగుంటపాళెం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ తల్లం రమణయ్యతో పాటు పలువురు వైకాపాలోకి కొడవలూరు ధనంజయరెడ్డి సమక్షంలో చేరారు. ఆదివారం రాత్రి ఊనుగుంటపాళెంలో వెంకటగిరి నియోజక వర్గ పరిశీలకులు కొడవలూరు ధనంజయరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. కోండుగుంట, కేశవరం, వజ్జావారిపాళెం, చిట్టేడు, ఊనుగుంటపాళెం,రుద్రవరం, గూడలి, చంద్రశేఖపుర, చిట్టేడు గ్రామాల నుంచి కార్యకర్తలు తరలి వచ్చారు. సమావేశానికి మేరిగ మురళిధర్, గూడూరు నియోజకవర్గం పరిశీలికులు, ఎఆర్‌సి రెడ్డి, విజయవాడ వెస్ట్ నియోజకవర్గం పరిశీలకులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, మోబీన్ బాష,షనిల్ రెడ్డి కోటారెడ్డి ఎంపిపి దాసరి అంజమ్మ, జిడ్పిటిసి కోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అలరిస్తున్న 300అడుగుల జూనియర్ ఎన్టీఆర్ సాల్ట్ ఆర్ట్ చిత్రం

### – గుడ్లనాయనపల్లిలో అభిమానులచే అన్నదానం !!

కుప్పంరూరల్, మే 5 ప్రభాతవార్త




ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను కుప్పంలో పదిహేను రోజులు ముందుగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని గుడ్లనాయనపల్లిలో ఓ భవనంపై 300 అడుగుల ఎన్టీఆర్ సాల్ట్ ఆర్ట్ చిత్రాన్ని రూపొం దించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాల్లో కుప్పం నందమూరి తారక్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరాయల్, స ంపత్‌నాయుడు, గిరీష్, చంద్ర, మణికంఠ, ఈశ్వర్, పురుషోత్తం, సతీష్, అరుణ్, కేశవ, హరీష్, మణి, హరీష్, రూపేష్ పాల్గొన్నారు.

## రేపు విసికె పార్టీ అధ్యక్షుడు,ఎంపి తిరుమావళవన్ జిల్లా పర్యటన

కుప్పం, మే 5 ప్రభాతవార్త



విడుదలై చిరుతిగళ్ కచ్చి (విసికె) జాతీయ అధ్యక్షుడు, పార్ల మెంట్ సభ్యులు డా॥ తోల్ తిరుమావళవన్ ఈనెల 7వతేది చిత్తూరు జిల్లాలో పర్యటిస్తారని కుప్పం విసికె పార్టీ అభ్యర్థి గోవిందు తెలిపారు. ఆదివారం కుప్పంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చిత్తూరు జిల్లాలోని పూతలపట్టు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో డా॥ తిరుమావళవన్ 7వతేది పర్యటించి సభల్లో పాల్గొంటారన్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పర్యటన విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో బాలు తదితరులు పాల్గొన్నారు

## బిసిలకు పెద్దపీట వేసింది చంద్రబాబే

కుప్పంరూరల్, మే 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న బిసిలకు పెద్దపీట వేసింది తెదేపా అధినేత చంద్రబాబునాయుడేనని బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ అమర్‌నాథ్ గౌడ్, కన్వీనర్ బుసా నాగరాజు పేర్కొన్నారు. ఆదివారం వీరు ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అధికారంలో రాగానే బిసిలకు యాభై ఏళ్లకే పింఛను ప్రకటన ఆనందంగా ఉందన్నారు. అలాగే బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని చంద్రబాబు ప్రకటించడం పట్ల హర్షం తెలిపారు. కుప్పంలో చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజార్టీ కోసం ఈడిగ కులస్తులు కృషి చేయాలన్నారు. సమావేశంలో సంఘ అధ్యక్షుడు సుధాకర్, రాష్ట్ర సభ్యుడు నారాయణ, నేతలు వెంకటేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు పరిష్కారం చూపండి

గూడూరు, మే 5, ప్రభాతవార్త



శ్రీ కాళహస్తి మండల పరిధిలోని కోటంబేడు హరిజనవాడ, అరుంధతి వాడకి చెందిన రైతుల సమస్యలను అధికారులు పరిష్కరించాలని గూడూరు డివిజన్ రైతుసంఘం నాయకులు జోగిశివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా భూమిని సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న దళితు లకు అధికారులు శాశ్వతపరిష్కారం చూపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బివి రమణయ్య, రాజగోపాల్, బి. నారాయణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఉచిత ఖత్నాలు

గూడూరు, మే 5, ప్రభాతవార్త

స్థానిక కోర్టుసెంటర్ సమీపంలో ఉన్న మసీదులో ఆదివారం ముస్లీం చిన్నా రులకు ఉచిత ఖత్నాలు నిర్వహించారు. స్థానిక మసీదు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణం పరిసర ప్రాంతాల నుండి ముస్లింలు హాజరై ఉచిత ఖత్నాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. సుమారు 65 మంది ముస్లీం చిన్నారులకు ఖత్నాలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీని ఆదరించండి

## గంజి మాధవయ్య



పుత్తూరు, మే 5 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వంలో ఏ వర్గానికి న్యాయం జరగలేదని, అన్ని రంగాలు నష్టపో యా యని అందువల్ల రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటేసి ఆదరించాలని పుత్తూరు రూరల్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్, మాజీ ఎంపిపి గంజి మాధవయ్య అన్నారు. ఆదివారం రూరల్ మండల పరిధిలోని శిరుగురాజుపాలెం, కె.బి.ఆర్.పురం తదితర పంచాయతీల్లో జరిగిన సమావేశాల్లో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. ప్రతి మహిళకు నెలకు 1,500 రూపాయలు, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. టిడిపి అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.రవికుమార్, ఎ.బాలాజీ, మాజీ అధ్యక్షుడు సిహెచ్.కరుణయాదవ్, ఐటిడిపి నాయకుడు గాలి గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుమాళ్ళపల్లిలో టిడిపిలో చేరిన గాంధీపురం గ్రామస్తులు



తిరుపతిరూరల్, మే 5 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ పెరుమాళ్ళపల్లిలో వైసిపికి భారీ గండి పడింది. వైసిపి నాయకులు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో టిడిపిలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, యూనిట్ ఇన్‌చార్జి కత్తి సుధాకర్ ఆధ్వర్యంలో గాంధీపురం వైసిపి నాయకులు టిడిపి కండువా కప్పుకున్నారు. టిడిపి చేరినవారిలో బాలాజీ, అశోక్, జ్ఞానేంద్ర, వెంకటాద్రి, వంశీ, ప్రకాష్, నాగార్జున, చినరాయుడు, రవితేజ, సాయితేజ తదితరులు ఉన్నారు.

# పాతికేళ్ళ చరిత్రకు చరమగీతం

## టిడిపి నాయకురాలు పులివర్తి సుధారెడ్డి



చంద్రగిరి, మే 5 ప్రభాతవార్త:

చారిత్రాత్మక చంద్రగిరిలో పాతి కేళ్ళ టిడిపి ఓటమి చరిత్రకు చరమగీతం పాడాలని టిడిపి నాయకురాలు పులివర్తి సు ధారెడ్డి పిలుపునిచ్చారు. మం డల పరిధిలోని దోర్నకంబాల పంచాయతీలో ఆదివారం ఆమె టిడిపి, బిజెపి, జనసేన నాయకులతో కలసి సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లా డుతూ గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వ అరాచక పాలనతో రాష్ట్రంలోని ఎంతో మంది అమాయకులు బలైపోయారని ఆవేదన చెందారు. ప్రజాకంటక పాలన నుండి మనల్ని మనమే రక్షించుకోవాలన్నారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ఆధ్వర్యంలో అద్భుతమైన మ్యానిఫెస్టోను విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి ఏక కాలంలో అనేక ప్రయోజనాలను కల్పించే దిశగా మ్యానిఫెస్టోను రూపొందించినట్లు తెలిపారు.

# న్యాయ నిర్ణేతలు కాపులే: తమ పాలనలో సముచిత స్థానం

## కాపుల ఆత్మీయ సమావేశం



శ్రీకాళహస్తి, మే 5 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని ఓ ప్రవేటు కళ్యాణ మండపంలో ఆదివారం బుల్లి తెర నిర్మాత,సీరియల్స్ మాంత్రికుడు, చక్రవాకం, మొగిలిరేకు కుల తో ఏళ్ళ తరబడి ప్రేక్షకులను ఉర్రూతులూ గించిన శ్రీకాళహస్తికి చెందిన పల్లమాల సుధాకర్ కాపు సామాజిక వర్గం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభాలోనూ, పట్టణంలో తమ సామాజిక వర్గం ఏ రాజకీయ పార్టీ గెలవాలన్నా కీలకంగా ఉన్నామని అయితే గెలిచిన తరువాత రాజకీయంగా వెనుక బడిపోతున్నామని, తమ సామాజిక వర్గానికి పదవుల అవకాశం ఇచ్చినా అధికార పగ్గాలు తమ చేతుల్లో పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. తమ సామాజిక వర్గం ఏక త్రాటిపై ఉండాలనే లక్ష్యంతోనే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు సుధాకర్ వివరించారు.సమావేశంలో మాజీ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కోలా ఆనంద్ మాట్లాడుతూ నేడు రాష్ట్రంలోనూ, స్థానికంగా ఆరాచక పాలన సాగుతుందన్నారు.

**కాపులను గుండెల్లో పెట్టుకుంటాం: సముచిత స్థానం కల్పిస్తా:**

సమావేశంలో అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి హయాం నుంచి కాపులకు సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలుగుదేశం పార్టీ కూడా శ్రీకాళహస్తి కాపులకు పెద్ద పీట వేస్తుందన్నారు. 1988లో శాసనసభ అభ్యర్థిగా 1994లో మున్సిపల్ ఛైర్మెన్‌గా అవకాశం కల్పించామన్నారు. 1998,2003 సంవత్సరాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా అవకాశం కల్పించామన్నారు. అంతేకాక శ్రీకాళహస్తి మున్సిపల్ ఛైర్మెన్‌గా 2016లో కాపులకు అవకాశం కల్పించామన్నారు. రాబోవు రోజుల్లో కూడా తాను కాపు మిత్రులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు.ఈసమావేశంలో దక్షిణ రాష్ట్రాల కాపునాడు అధ్యక్షుడు దాసరి రాము,ఊకా విజయకుమార్,ముత్యాల పార్థసారధి,గెడ్డం రామచంద్రయ్య,(బాస్ రాష్ట్ర కార్యదర్శి), సింధూరపార్కు ఎండి వెంకయ్య, టిఎన్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి బిజె.ప్రసాద్, కండ్రిగ ఉమ,కాసరం రమేష్,వజ్రం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా సీనియర్ నేత నరసింహారెడ్డి మృతి

పెనుమూరు, మే 5 ప్రభాతవార్త:

మండలంలో రాజకీయ కురువృద్ధుడు, వైకాపా సీనియర్ నేత, మాజీ ఎంపీ జ్ఞానేం ద్రరెడ్డి సోదరుడు నరసింహారెడ్డి(92) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొంతకాలంగా వయస్సు రీత్యా ఆయన అనారోగ్యంతో వున్నారు. ఇటీవల చికిత్స నిమి త్తం వేలూరు సిఎంసి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెం దారు. ఆయన మృతితో సొంత గ్రామం అయిన పులికల్లుతో పాటు మండలంలో విషాద ఛాయలు అల ముకొంది. ఆయన మృతి పట్ల సోదరుడు జ్ఞానేంద్రరెడ్డి, ఆయన కుమారుడు దయాసాగర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డిలు, ఎంపిపి హేమలతా సురేష్‌రెడ్డి, జడ్పీటీసీ దొరస్వామియాదవ్, వైకాపా నాయకులు రవీంద్రరెడ్డి, చక్రవర్తినాయుడు, నరసింహారెడ్డి, కమలాకర్‌రెడ్డి, దూది మోహన్ సంతాపం తెలిపారు.

# టిడిపిలో 300 మంది భవననిర్మాణ కార్మికులు చేరిక

శ్రీకాళహస్తి, మే 5 ప్రభాతవార్త



పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో ఉమ్మడి టిడిపి, జనసేన బిజెపి ఎంఎల్ఏ అభ్యర్థి బొజ్జలవెంకట సుధీర్‌రెడ్డి సమక్షంలో సుబ్రమణ్యం మేస్త్రీ ఆధ్వర్యంలో భవననిర్మాణ కార్మికులు సుమారు 300మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి దశరధాచారి,, సీనియర్‌నాయకులు యం.ప్రసాద్ నాయడు, విజయచంద్రనాయుడు, సంజాకుల మురళీ, ఆటో మురళీ, రాజేంద్ర, విజయ, సునీత, రామమూర్తి, సంపత్, మునికృష్ణమాచారి, ప్రసాద్, రవి ఆచారి, సుబ్బు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో వేసవి శిక్షణా తరగతులు

తిరుపతి క్రీడ, మే 5, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో సనాత ధర్మ సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణలో భాగంగా వేసవి శిక్షణ తరగతులను నిర్వహించుటకు నిష్చయించారు. ఈ తరగతులు మే 6 నుంచి మే 27 వరకు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 10.30 గంటల వరకు, సాయంత్రం 5.30 గంటల నుండి 7.30 గంటల వరకు నిర్వహించబడును. ఇందులో భాగంగా 16 సంవత్సరాలు లోపు వారికి వివిధ దేవత సంబంధమైన ద్యాన శ్లోకములు, విష్ణు సహస్రనామ స్తోత్రము, లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రము మొదలైనవి 16 సంత్సరాలు పైన వారికి లలితా సహస్రనామ స్తోత్రము, వివిధ దేవతా స్తోత్రము, వ్రతములు, నవనిధభక్తి మార్గముల పట్ల అవగాహన సనాతన ధర్మం పట్ల అవగాహన వేదములకు సంబంధించి స్వశాఖాపరమైన సంధ్యావందనమును ఉపనయన మైనటువంటి వారికి నేర్పించుట మొదలైన విషయాలను అందరికీ అందించాలనే దృక్పథంతో ఈ సదవకాశాన్ని కల్పిస్తున్నదన్నారు. మరెన్ని వివరాలకు 9550071628, 9000850325 నెంబర్లకు సంప్రదించగలరు.

# ఫోరం ఫర్ ఆర్టిఐ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ప్రశాంత్

తిరుపతి హెల్త్, మే 5, ప్రభాతవార్త



ఫోరమ్ ఫర్ ఆర్‌టిఐ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ఎన్ఆర్ ప్రశాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ఆదేశాలతో ఏపి రాష్ట్ర కార్యదర్శి అజయ్ ప్రసన్న కుమార్ ప్రశాంత్‌కు భాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. నీతి నిజాయితీగా న్యాయం కోసం నిరంతరం కృషి చేయాలని ఆర్‌టిఐ, హ్యూమన్ రైట్స్ శ్రేణులను కలుపుకొని రాజ్యాంగ పరిరక్షణ కోసం పాటుపడాలని, అవినీతిని అరికట్టేందుకు ఆర్టిఐ ద్వారా కృషి చేయాలని సూచించారు.

# ఆంధ్రప్రదేశ్‌ని మత్తుప్రదేశ్‌గా మార్చేశారు

## మాజీ కాంగ్రెస్ మంత్రి చింతామోహన్ విమర్శలు

తిరుపతి హెల్త్, మే 5, ప్రభాతవార్త



గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో యువత మత్తులో తూగుతూ వారి జీవితాలతో పాటు కుటుంబాలను కూడా గుల్ల చేస్తున్నారని మాజీ ఎంపి చింతా మోహన్ ఆవేదన వ్యక్తం చేసారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆదివారం మీడియాతో చింతా మోహన్ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని రావణకాష్టగా మార్చారని విమర్శించారు. తిరుపతి పుణ్యక్షేత్ర పట్టణంలో పేదరికం స్పష్టంగా కనిపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ పేదలకు ఇళ్ళు ఇస్తానని చెప్పి మాట తప్పాడన్నారు. త్రిబుల్ తలాక్ పేరుతో భార్యాభర్తల మధ్య చిచ్చు పెట్టారన్నారు. ఓ దశబ్ద కాలంగా బిజేపి పాలనలో ఆదానిని మోదీ అందలాలు ఎక్కించాడన్నారు.

# ప్రతి విద్యార్థి ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

## ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

తిరుపతి హెల్త్, మే 5, ప్రభాతవవార్త



ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకై నిరంతరం శ్రమించాలని ఎమ్మెల్సీ రష్ ఆసుపత్రి అధినేత డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం సూచించారు. పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన తిరుపతి ప్రెస్ క్లబ్ సభ్యుల పిల్లలకు ఆదివారం ప్రతిభ పురస్కారాలను అందజేసారు. మొత్తం 24 మంది విద్యార్థులకు ఆయన పురస్కారాలు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. జర్నలిస్టులతో తనకున్న అనుబంధాన్ని ఆయన పంచుకున్నారు. ఈ సందర్భంగా నగదు ప్రోత్సాహన్ని అందించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంను ప్రెస్ క్లబ్ కమిటి తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, సెక్రటరీ బాలచంద్ర, ప్రెస్ క్లబ్ ఈసి సభ్యులు సంజీవ, సునీల్, మహేష్‌తోపాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంత్రి రోజాను నమ్మి మోసపోయాం : లక్ష్మీపతిరాజు

విజయపురం, మే 5 ప్రభాతవార్త:



మంత్రి రోజా నమ్ముకుని తాము మోసపో యామని మండలంలోని శ్రీహరిపురం ఎంపిటిసి లక్ష్మీపతిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని జంబాడ సమీపంలోని నెహ్రూ నగర్‌లో ఆయన ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాశ్, ఇటీవల వైసిపికి రాజీనామా చేసిన కొందరు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తే తగిన గుణపాఠం నేర్పారని, ఆమె స్వార్థం కోసం మొదటి నుంచి పార్టీ జెండా మోసిన వారిని దూరం పెట్టారని విమర్శించారు. వడమాలపేటలో మురళీధర్‌రెడ్డి, పుత్తూరులో అమ్ములు, నిండ్రలో చక్రపాణిరెడ్డి, నగరిలో కేజే కుమార్ సొంత డబ్బులు వెచ్చించి పార్టీని బలోపేతం చేశామని తెలిపారు. అక్రమ వ్యాపారాలకు అడ్డుపడుతామని భావించి తమను పార్టీ నుంచి దూరం చేశారని అందువల్లే వైసిపిని విడిచిపెట్టాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ఈ దఫా ఎన్నికల్లో ప్రజలు ఆమెను గెలిపిస్తే తమకు జరిగినట్టు ప్రజలకు తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ వైసిపిలో మోసపోయిన నాయకులు ఆ పార్టీని వీడి టిడిపి రావడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఎన్నికల్లో సమిష్టి కృషి చేసి టీడీపీని ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పలువురు వైసీపీ నుంచి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చిన బాబు, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలకం ఈశ్వర్ ప్రసాద్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మెరుపుల మహేష్, సామినాథన్, నాయకులు భాస్కర్‌రెడ్డి, రవిశేఖర్‌రాజు, మణిరాజు, జయమూర్తి నాయుడు, అరుణాచలంరెడ్డి, గుణమ్మ, జనసేన, టీడీపీ, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యంగ్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో పాదరక్షల పంపిణీ

తొట్టంబేడు, మే 5 ప్రభాతవార్త

యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ అధ్యక్షులు హేమకుమార్ మరియు సంస్థ సభ్యులు ఆధ్వర్యంలో రామసేతు వంతెన వద్ద ఎస్బీఐ బ్యాంకు వద్ద ఉచిత పాదరక్షల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈసందర్భంగా సంస్థ అధ్యక్షులు హేమకుమార్ మాట్లాడుతూ పట్టణానికి చుట్టుపక్కల గ్రామాల నరుంచి పేదవారు పాదరక్షలు లేకుండా ఎండ తీవ్రతకు నడవలేని పరిస్థితులను చూస్తూ సామాజిక స్పృహతో యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ సంస్థ ద్వారా సుమారు 350మందికి పాదరక్షలను వితరణగా చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ముఖేష్, మునస్వామి, సురేష్, చంద్ర, పురంధర్, ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో భారీ చేరికలు

తిరుపతిరూరల్, మే 5 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ మండలంలో వలసల వెల్లువ కొనసాగు తుంది. ఆదివారం టిడిపి సీనియర్ నేత డాలర్స్ దివాకర్‌రెడ్డి సమక్షంలో వైకాపా నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. తనపల్లి గ్రామ పంచాయతీ నుండి మాజీ ఎంపిటిసి రాంప్రసాద్‌రెడ్డి, సుజన్‌కుమార్‌రెడ్డి, సి.డి.తే జారెడ్డి, కొత్రమంగళం నుండి ఎన్.సుబ్రమణ్యంరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, మల్లం జగదీష్‌రెడ్డి తదితరులు టిడిపిలో చేరారు. అదేవిధంగా ఓటేరు గ్రామంలో వైసీపీ నేతలు రమేష్, మోహన్, అజయ్, మనీ, గుర్రప్ప, సాయి, లోకేష్, బాల, అజయ్ చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

# తిరుపతి డివిజన్

## మంత్రి రోజా సమక్షంలో టీఎన్‌టీయూసీ నాయకులు వైసీపీలో చేరిక

నగరి, మే 5 ప్రభాతవార్త:



మంత్రి రోజా సమక్షంలో నిండ్ర మండల టీఎన్‌టీయూసీ నాయకులు వైసీపీలో ఆదివారం చేరారు. నిండ్ర మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో టీఎన్‌టీయూసీ జిల్లా సెక్రటరీ గుండు మణిమాలన్‌తో పాటు టీఎన్‌టీయూసీ నాయకులు గుండు దొరవేలు, ఎం.విజయకుమార్, ఏలియా తదితరులు తమ కుటుంబాల తో టీడీపీ నుంచి వైసీపీ పార్టీలోచేరారు. మంత్రి రోజా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మంత్రి రోజా సమక్షంలో నగరి రూరల్ మండలం మేళపట్టు పంచాయతీ టీడీపీ నాయకులు వైసీపీలో చేరారు. నగరి మండల వైసీపీ ప్రెసిడెంట్ సుదర్శన్‌నాయుడు, మేళపట్టు సర్పంచ్ ప్రకాష్, టీసీసీ బ్యాంకు డైరెక్టర్ నాగరత్నం, సచివాలయ కన్వీనర్ రామూర్తి, హేమాద్రి యాదవ్, శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో మేళపట్టు పంచాయతీకి చెందిన ఆర్.వినోద్, ఏ.గంగయ్య, ఎం.ప్రభు, జి.రఘు, ఎం.అయ్యప్ప, ఏ.గుణశేఖర్, ఎస్.రంజిత్‌కుమార్, కె.నరేష్, కె.రాముడు, జి.వీరాస్వామి, ఎం.నగేష్, బి.ఢిల్లీ, ఆర్.సతీష్, ఎం.రమేష్, జి.అయ్యప్ప, జి.సురేష్, కె.ఏళుమలై, కె.కృష్ణ, వై.మురళి, ఏ.దేశప్ప, ఎస్.దేశప్ప, తులసిరామన్, లక్ష్మణ్ తదితరులు తమ కుటుంబాలతోసహా వైసీపీ పార్టీలో చేరారు.

# 200 మంది టీడీపీలో చేరిక

నగరి, మే 5 ప్రభాతవార్త:



భవన నిర్మాణ సంఘం ప్రెసిడెంట్ గోపాల్ మేస్త్రి ఆధ్వర్యంలో 200 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి నగరి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.

# భవన నిర్మాణ కూలీల సంఘం నాయకులు టీడీపీలో చేరిక

వడమాలపేట, మే 5 ప్రభాతవార్త:



మండలంలోని భవన నిర్మాణం కూలీల సంఘం నాయకులు, సభ్యులు ఆదివారం టీడీపీలో చేరారు. నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు వేశారు. సంఘం నాయకులు బాబు సాహెబ్, సుధ, మణి, రాములు, బాలాజీ, శంకర్, శ్రీనివాసులు, నజీర్, పుల్లయ్య, జోషఫ్, ఆనంద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుత్తూరు చర్చిలో మంత్రి రోజా ప్రార్థనలు

పుత్తూరురూరల్, మే 5 ప్రభాతవార్త:

మంత్రి రోజా పుత్తూరులోని గుడ్‌షెఫర్డ్ చర్చి, సెయింట్ పాల్స్ లూథరన్ చర్చిల్లో జరిగిన ప్రార్థనలతో ఆదివారం పాల్గొన్నారు. చర్చి నిర్వాహకులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. చర్చి ఫాదర్‌లు విశేష ప్రార్థనలు నిర్వహించి మంత్రిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో హెన్రీ భాస్కర్, విజయకుమార్, ప్రవీణ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుధీర్‌రెడ్డికి మైనారిటీ నేతల మద్దతు

రేణిగుంట, మే 5 ప్రభాతవార్త:



టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డికి ముస్లిం మైనారిటీ నేతలు టీడీపీ సీనియర్‌నేత పయనీర్ జీకే ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, పార్టీ సీనియర్ నేత మునీర్ జీకే, షామియానా మహబూబ్ బాషా, టీడీపీ ముస్లిం మైనారిటీ నేతలు నవాబ్, అఫ్రోజ్, రసూల్, ఖాదర్‌వల్లి, ఖాదర్‌బాషా, కరిముల్లా, మా బాషా, జిలాని, ఇమ్రోజ్, గులాబ్ బాషా, మోదిన్, ఆడిటర్ కరిముల్లా, మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ చౌదరి, టీడీపీ సీనియర్ నేతలు డి.పుష్పనాథం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదుకునేది తామే: అండగా ఉండేది తామే

## దర్జీల ఆత్మీయ సమావేశంలో బియ్యపు మధుసూధనరెడ్డి

శ్రీకాళహస్తి, మే 5 ప్రభాతవార్త



పట్టణంలోని ఓ ప్రైవేటు కళ్యాణమండపంలో ఆదివారం దర్జీల ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశానికి గౌరవాధ్యక్షులు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. అందరి మనిషి, అందరితో కలగొలుపుగా వ్యవహరించే జన నాయకుడు మన మధుసూధన్న.ఈ సందర్భంగా బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ సుమారు 18 సంవత్సరాలుగా టైలర్స్ అసోషియేషన్ అధ్యక్షుడుగా అంజూరు తారక శ్రీనివాసులు ఉన్నారంటే మీ అనుబంధం విడదీయరానిది. గత ఐదేళ్లుగా టైలర్లు సమస్య పరిష్కరింపజేస్తున్నారన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు షేక్.చాన్‌బాషా, స్థానిక అధ్యక్షులు సుబ్రమణ్యం, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు, లింగయ్య, రాము, మల్లిల్లకార్జున్,ఆశోక్,కోటి, చెంగయ్య, కృష్ణ,బాబు, బాలసుబ్రమణ్యం రమణ, నాగభూషణం, రాజా,సెల్వ, పవిత్ర, రేవతి, భార్గ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యాన్న ప్రసాదానికి రూ.1.11లక్షల విరాళం

శ్రీకాళహస్తి, మే 5 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాదానికి భక్తుల నుంచి విశేష స్పందన లబిస్తుంది. ఆలయంలో నిర్వహించే సేవల్లో భక్తులకు సరాసరి అందే సేవ నిత్యాన్న ప్రసాద సేవ.ఈ నేపథ్యంలో ఈ సేవలకు విరాళాలు అందించిన వారికి 83జి. ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు లభిస్తుంది. దాంతో పలువురు విరాళాలను అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం పట్టణంలోని బంగారమ్మ కాలనీకి చెందిన ఒరుగు దాయాసాగర్‌రెడ్డి,మధుమతిరెడ్డిలు డాక్టర్ సురితేజరెడ్డి, డాక్టర్ మౌనికరెడ్డి పేర్లతో నిత్యాన్న ప్రసాదానికి రూ.1,11,001లు విరాళాలను అందించారు.ఈ కార్యక్రమాల్లో ఎఇఓ సతీష్‌మాలిక్, పిఆర్‌ఓ నాగభూషణం నాయక్, రవి, ఎపిఆర్‌ఓ గోపాల్, పార్థసారధిలు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో దేవాదాయశాఖ కమిషనర్

శ్రీకాళహస్తి,మే 5 ప్రభాతవార్త



ఆంధ్రరాష్ట్రంలోని పేరెన్నిక గన్న శ్రీకాళహస్తీశ్వరాలయానికి అతిధుల తాకిడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆదివారం రాహుకాల సమయంలో తెలంగాణ దేవాదాయశాఖ కమి షనర్ హనుమంతరావు కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ వి నాగేశ్వరరావు స్వాగతం పలికారు. వారు ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు.దాంతో వెంటనే విఐపిలకు పూజలు నిర్వహించే సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో ఏర్పాటు చేసారు. పూజల అనంతరం వారికి స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. పూజల అనంతరం వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.ఏర్పాట్లను ఇఓ ఆదేశాలతో టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, సూపరింటెండెంట్ సిఎస్ఓ నాగభూషణం యాదవ్, పిఆర్‌ఓ నాగభూషణం నాయక్,రవి,శ్రీనాథ్ పర్యవేక్షించారు.

# సుధీర్‌రెడ్డికి సత్కారం

రేణిగుంట, మే 5 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ(ఎన్‌డీఏ) ఉమ్మడి అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డిని కొత్ర మంగళం గ్రామంలో రొమ్మాల చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి, యువ పారిశ్రామిక వేత్త రొమ్మాల రాజేష్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి సత్కరించారు. ఆయనతో పాటు రేణిగుంట మండల టీడీపీ సీనియర్ నేత రొమ్మాల దేవేందర్‌రెడ్డి, పలువురు రాజేష్‌రెడ్డి అభిమానులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధియే... ప్రధాన లక్ష్యంగా పని చేస్తా : బొజ్జల



తొట్టంబేడు మండలంలో పర్యటిస్తున్న సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, మే 5 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఈ నెల 13న జరగనున్న శాసనసభ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రచారాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. అంతేకాక తొట్టంబేడు మండలంలో విస్తృతంగా పర్యటించినపుడు ఆయనకు జనం అఖండ స్వాగతాలు పలుకుతూ నీరాజనాలు అందిస్తున్నారు. మహిళలు దిష్టితీసి నుదుట తిలకం దిద్దుతూ ఆహ్వానిస్తున్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా జనం ఆదరణ అపూర్వంగా మారింది. అనూహ్య స్పందనతో సుధీర్‌రెడ్డిలోనూ, ద్వితీయ శ్రేణి నాయకుల్లోనూ జోష్ పుడుతుంది. పార్టీ వర్గాల్లో ఉత్సాహం చోటు చేసుకుంది.



పట్టణంలో పర్యటిస్తున్న బొజ్జల రిషితారెడ్డి

**గ్రామీణాభివృద్ధితో పాటుగా...సర్పంచ్‌లకు సర్వాధికారాలు:**

గ్రామాల్లో పర్యటిస్తున్న సుదీర్‌రెడ్డి తన పర్యటనలో ఆలోచనాత్మక ప్రసంగాలను అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి గ్రామీణాభివృద్ధి, సామాజిక అభివృద్ధి రెండు కళ్ళుగా పరిపాలించారని అభివృద్ధియే అజెండాగా వ్యవహరించారన్నారు. తాను కూడా గ్రామాల అభివృద్ధియే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఇక గ్రామాల అభివృద్ధికి ప్రజల నుంచి ఎన్నుకున్న ప్రతినిధులకు సర్వాధికారాలతో పాటు నిధులు అందుబాటులో ఉండాలని కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. సర్పంచ్ పదవులు కొనుక్కునే దుస్థితి చోటు చేసుకుంది. అంతేకాక ప్రభుత్వం అందించే వెసులుబాట్లు కకూడా అందటం లేదు. కానీ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. అంతేకాక సర్పంచ్‌లే గ్రామ రాజులుగా అధికారాలు ఇస్తామన్నారు.

**మండుటెండలను లెక్క చేయక . . .**

ఎన్నికలకు మరో వారం రోజులుండగా ఎండలు దడపుట్టిస్తున్నాయి. మాడు పగిలే ఎండలను నాయకులు లెక్క చేయక ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం తొట్టంబేడు మండలంలోని మారు గ్రామాలైన రాంబట్లపల్లి, కాసరం, పల్లమేడు, చియ్యవరం, చేమూరు, చోడవరం విరుపాక్షపురం గుండెలు గుంటల్లో పర్యటించిన ఆయన వెంట రాత్రి పట్టణంలోని కొందరు ప్రముఖులను కలుసుకోవటం తన విజయానికి సహకరించాలని అభ్యర్థిస్తున్నారు.

సమస్యలు వింటూ..అందరినీ కలుపుకుంటూ...!

# చిత్తూరులో తెలుగుదేశం విస్తృత ప్రచారం

చిత్తూరురూరల్, మే 5 ప్రభాతవార్త:



పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న గురజాల జగన్మోహన్

చిత్తూరు నగరం మిట్టూరులో తెలుగుదేశం అభ్యర్థిగురజాల జగన్మోహన్, ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావులకు మద్దతుగా మాజీఎమ్మెల్యే సికెబాబు, ఆయన తనయుడు సికె సాయిక్రిష్ణారెడ్డిలు గడపగడపకు తిరిగి ప్రచారంచేశారు. వారికి ప్రతి ఇంటి దగ్గర ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మిట్టూరులో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించగా 35 కుటుంబాలకు చెందినమహిళలు తెలుగు దేశం లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వనితా శ్రీనివాసన్, చెరుకూరి వసంతకుమార్, సుధాకర్‌రెడ్డి, రాజారెడ్డి, ప్రసాద్, తేజ, వెంకటేష్, చిట్టి, సెంథిల్, సురేష్, ప్రదీప్, దుర్గా, సతీష్‌లతో పాటు భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు. అలాగే 16వడివిజన్ పరిధిలో దుర్గానగర్‌కాలనీ, అయ్యప్పగుడి ప్రాంతం, రోసీనగర్‌లలో మాజీ మేయర్‌కఠారిహేమలత, క్లస్టర్ ఇన్‌ఛార్జి వెంకటేష్ యాదవ్, తెలుగుయువత రాష్ట్రఅధికార ప్రతినిధి వరుణ్ కుమార్‌లత ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంఛార్జి చిట్టిబాబు, బూత్ ఇన్‌చార్జీలు రమేష్, మధుసూదనరెడ్డి, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

**పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను పరిశీలించిన గురజాల**

చిత్తూరు నగరం పివికెయస్ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను ఆదివారం చిత్తూరు తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఉద్యోగులకు అవసరమైన సౌకర్యాలు, తాగునీరు తదితక వాటి గురించి ఆరాతీసారు.

# ఓటర్లతో 'దగ్గుమళ్ల' మమేకం

**- బ్రహ్మారథం పడుతున్న పల్లె ప్రజలు**

చిత్తూరురూరల్, మే 5 ప్రభాతవార్త: తవణంపల్లి మండలం, మారేడు పల్లెలో ఆదివారం ఎన్డీఏ కూటమి చిత్తూరుపార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు ఓటర్లతో మమేకమయ్యారు. మారేడుపల్లికి చేరుకున్న ప్రసాదరావుకు టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ జగన్‌పాలనలో పల్లె ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన భూ యాజమాన్యపు హక్కు చట్టం కుటుంబాలలో చిచ్చుపెడుతోందని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో యువతను నిర్లక్ష్యం చేసిన ఘనత జగన్మోహన రెడ్డికే దక్కుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఐటి రంగాన్ని పరిచయం చేసి, నిరుద్యోగ యువతీయువకుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారుబాటలు వేశారని గుర్తుచేసారు. తనను ఆదరిస్తే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపడంతో పాటు అన్నదాతలకు అండగా వుంటానని, అభివృద్ధి, సంక్షేమం అంటే ఏమిటో చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లి మండలం టిడిపి నాయకులు సుధాకర్‌నాయుడు, పెద్దరెడ్డెప్పనాయుడు, రాఘవేంద్ర, యూత్‌లీడర్ మురళీ, సునీల్‌కుమార్, గాలిదిలీప్, వెంకటేశ్వర చౌదరి, దిగువమారేడు పల్లి యూత్, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



మారేడుపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న చిత్తూరుపార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ల

# ప్రియుడు ఇంటి ముందు ప్రియురాలు నిరసన



పాకాల, మే 5 ప్రభాతవార్త : పాకాల మండలం పాలినాయనవారిపల్లిలో ఆరేళ్లుగా ప్రేమించి మోసం చేశాడని ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు నిరసనకు దిగింది. ఐరాల మండలం, రత్నగిరికి చెందిన గ్రీష్మ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తుంది. పాలినాయనవారిపల్లికి చెందిన మున్నా ముస్తాక్ ఐరాల మండలంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఇద్దరూ క్లాస్మెంట్ అయినందున గత ఆరేళ్లుగా ప్రేమపేరుతో తనను వంచించాడని అమ్మాయి ఆధారాలతో తెలిపింది. దిశా పోలీస్ స్టేషన్‌లో, అదే విధంగా కాణిపాకం పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టినా ఎటువంటి న్యాయం జరగలేదని వాపోయింది. ఆదివారం ప్రియుడు ఇంటి ముందు ప్రియురాలు తన కుటుంబ సభ్యులతో కలిసి అతడి ఇంటి గేటు ముందు ఆందోళనకు దిగారు. యువకుడు కుటుంబ సభ్యులు గేట్లకు తాళం వేసి ఇంటి లోపలే ఉన్నట్లు సమాచారం. తాను ఎస్సీ కావడంతో పెళ్లికి నిరాకరిస్తున్నారని యువతి వాపోయింది. ఈ ఘటనపై పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గణనాధుని సన్నిధిలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు



కాణిపాకం, మే 5 ప్రభాతవార్త: చిత్తూరు కలెక్టర్ షగిలి షన్మోహన్ ఎస్పీ మణికంఠ చందోలుతో కలసి ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు. వారికిఆలయ ఏఈఓ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారిశేష వస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయ స్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతం

కాణిపాకం, మే 5 ప్రభాతవార్త: పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఆదివారం జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 1,720 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు కావాల్సి వుండగా ఇందులో ఆదివారం 1,302 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు అయ్యాయి. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ చిన్నయ్య పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఆదివారం వినియోగించుకోని ఉద్యోగులు ఈ నెల 8వ తేదీలోపు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# డివిసత్రంలో జోరుగా కోడిపందేలు ...

**లక్షల్లో బెట్టింగ్‌లు నిర్వహిస్తున్న జూదరులు .**

**నియంత్రిచడంలో విఫలమౌతున్న పోలీసులు**



దొరవారిసత్రం, మే 5 ప్రభాతవార్త; జూదాలను నిషేదిస్తూ న్యాస్థానాలు, ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీచేస్తున్న దొరవారిసత్రం మండలంలో పోలీసుల నిలక్ష్యం, పర్యవేక్షణ లోపం కారణంగా ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పడుతున్నాయి. ఈక్రమంలో దొరవారిసత్రం మండలంలోని కలగుంట, నేలపట్టు, శ్రీధరమల్లి, మీజూరు, వెదురుపట్టు, శింగనాల్తారు, నెల్లూరుపల్లి, అటవీప్రాంతంలో ఏదోఒకచోట ఆదివారం జూదరులు యద్దేచ్ఛగా కోడిపందేలు నిర్వహిస్తున్నా నియంత్రించడంలో పోలీసులు విఫలమౌతున్నారన్న విమర్శలు ప్రజల నుండి వ్యక్తమౌతున్నాయి. ఇక్కడ నిర్వహించే కోడిపంద్యాలకు చుట్టూపక్కల గ్రామాల జూదరులు కాకుండా ఇతర ప్రాంతాలైన తమిళనాడు, తిరుపతి, నెల్లూరు, తదితర ప్రాంతాల నుండి ఇక్కడకు చేరుకొని పందేంకోళ్ళపై లక్షలో బెట్టింగులు కడుతున్నారు. ముఖ్యంగా యువత మధ్యానికి, జూదానికి భానిసై పక్కదారి పడుతున్నారు. కోడిపందేలు నిర్వహించే ప్రదేశంలో జూదరులు మధ్యం సేవించి మత్తులో బెట్టింగులు నిర్వహిస్తూ ఘర్షణలు పడుతున్నారు. మరోపక్క కలగుంట అటవిప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా గతకొంత కాలంనుండి జూదరులు పేకాట ఆడుతున్నారు. నాయుడుపేటలో పోలీసుల తాకిడి ఎక్కువగా ఉండటంతో పట్టణానికి చెందిన కొంతమంది రీయల్‌ఎస్టేట్ వ్యాపారస్తులు, ప్రభుత్వ ఉద్యోగస్తూలు కలిసి ఈఅటవి ప్రాంతాలను ఎంపిక చేసుకొని పేకాట ఆడుతున్నారు. దొరవారిసత్రం కేంద్రంగా ఏదొఒక ప్రాంతంలో జూదారులు నిర్వహిస్తూన్న స్థానిక పోలీసులు అటువైపు కన్నెత్తి చూచిన పాపాన పోలేదని గ్రామీణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాఉన్నతాదికారులు స్పందించి దొరవారిసత్రంలో కోడిపంద్యాలు, పేకాట ఆడకుండా నియంత్రణ చర్యలు తీసుకోని, జూదరులపై ఉక్కుపాదం మోపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రచారాల్లో దూకుడు పెంచిన... బొజ్జల, ఎస్‌సివినాయుడు



ఇద్దరు నాయకులకు ఒకే పూల మాలలో స్వాగతం

ప్రభాతవార్త-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి మాజీ శాసనసభ్యుడు ఎస్ సి వి నాయుడు రంగంలో దిగారు. ఆదివారం పార్టీ అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డితో కలిసి ఆయన నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలోని సుమారు పది గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్‌సివి నాయుడు పలు సభల్లో మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, శ్రీకాళహస్తిలో సాగుతున్న దుష్టపాలనకు అంతం పలకే సమయం ఆసన్నమైందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం ఎంతో అవసరమని భావించిన చంద్రబాబునాయుడు బిజెపితో పొత్తుకు వెళ్ళారన్నారు. విజన్‌గల నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. పదేళ్ళ కేంద్రంలో నరేంద్రమోదీ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అందాయన్నారు. గత ఐదేళ్ళలో మన పాలకులు మనకు రాజధాని లేని రాష్ట్రం చేసారన్నారు. 13లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి చివరకు మనల్ని, మన ఆస్తుల్ని తాకట్టు పెట్టుటకు వెనకాడటం లేదన్నారు. ఈ ప్రమాదం నుంచి రాష్ట్రాన్ని మన ఆస్తుల్ని, బతుకుల్ని కాపాడుకొనుటకు ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వాన్ని స్థాపించుటకు చంద్రబాబునాయుడును గెలిపించుకోవాలని అలాగే ఆయన సిఎం కావాలంటే ఇక్కడ బొజ్జల సుధీర్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.

**ఎస్‌సివి అడుగుజాడల్లో నడచి...**

శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధిలో 35 సంవత్సరాల పాటు తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కృషి చేసారన్నారు. అలాగే రాజకియ దార్శనికుడు ఎస్‌సివి నాయుడు ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నారు. అలాంటి నాయకుని అడుగుజాడల్లో నడవటం తన అదృష్టంగా భావిస్తున్నానని సుధీర్‌రెడ్డి అన్నారు. తన రాజకీయాలకు పెద్దలే మార్గదర్శకులన్నారు. మన లక్ష్యం గెలుపేగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. గ్రామాలకు వెళ్ళినపుడు వారికి అఖండ స్వాగతం పలికారు.



గామ సభల్లో మాట్లాడుతున్న ఎస్‌సివి నాయుడు


**Format C-1**
(for candidate to publish in newspapers, TV)
(for candidate to publish in Newspapers, TV)
Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **M. JAGADEESH,**
Door No. 20-2-523/B, Maruthi Nagar, Korlagunta, Tirupati.
Name of political party: **INDEPENDENT**
(Independent candidates should write **"Independent"** here)
Name of Election: General Elections - 2024 (APLA) - 2024
***Name of Constituency: 167-TIRUPATI**

**I M. JAGADEESH, S/o M GUNA** (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Case**

| Si No Name of Court | Case No and Dated | Status of cases(s) | Section(s) of Acts concerned and brief Descriptions of offences(S) |
|---|---|---|---|
| 1. CC. No. 1520/2019 on the file of II Additional Judicial Magistrate of I Class, Tirupati | FIR No. 182/2019, East Police Station, Tirupati Dated: 11-04-2019 | Pending Trail | 354b, 323, r/w 34 IPC -Assault or use of Criminal force. |

**B) Details about Cases of Conviction for criminal offences**

| SI.NO | Name of Court & Date(s) of Order(2) | Description of offences (S) & Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

**Sd/- xxxxx**
**M JAGADEESH,**
**167-Tirupati Assembly Constituency**

**Format C-1**
(for candidate to publish in newspapers, TV)
Declaration about criminal cases (As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr.)
(for candidate to publish in Newspapers, TV)
Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors.Vs.Union of India& Anr.)
Name and address of candidate: **KAYAM VENKATRATHNAM,**
Door No. 2-127, Thimminaidu Palem, Tirupati
Name of political party: **INDEPENDENT**
(Independent candidates should write "Independent" here)
Name of Election: General Elections - 2024 (APLA) - 2024
*Name of Constituency: 167-TIRUPATI

I **KAYAM VENKATRATHNAM,** S/o KAYAM SUBBAIAH (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Case**

| Si No Name of Court | Case No and Dated | Status of cases(s) | Section(s) of Acts concerned and brief Descriptions of offences(S) |
|---|---|---|---|
| 1. PRC. No. 39/23 on the file of IV Additional Judicial Magistrate of I Class, Tirupati | FIR No. 218/2018, Alipiri Police Station, Dated: 17-07-2018 | Committal Stage | 307, 323, 506, r/w 34 IPC - Attempt to Murder Causing Hurt and Criminal Intimidation. |
| 2. Not Applicable | FIR No. 199/2021, Gajulamandyam Police Station, Dated: 23-09-2021 | Under Investigation | 420, r/w 34 IPC - Cheating |
| 3. Not Applicable | FIR No. 226/2023, Alipiri Police Station, Dated. 11-06-2023 | Under Investigation | 307, 323, 506, r/w 34 IPC - Attempt to Murder Causing Hurt and Criminal Intimidation. |
| 4. Not Applicable | FIR No. 10/2024, Tiruchanoor Police Station, Dated. 09-01-2024 | Under Investigation | 324, 427, 506 r/w 34 IPC - Grievous hurt, Mischief and Criminal Intimidation |

**B) Details about Cases of Conviction for criminal offences**

| SI.NO | Name of Court & Date(s) of Orders (s) | Description of offences (S) & Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

**KAYAM VENKATRATHNAM,**
**167-Tirupati Assembly Constituency**

**Format C-1**
(for candidates to publish in Newspapers, local TV channels or cable networks
**DECLARATION ABOUT CRIMINAL CASES**
( As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Madhusudhan Reddy Biyyapu, resident of Door No.15-507/6, A.M.Puttur, Panagal, Srikalahasti town, Chittoor District, Andhra Pradesh, Pin 517644.**

Name of political party: **Yuvajana Sramika Rythu Congress Party**
(Independent candidates should write "Independent" here) *
Name of Election: **General Elections to the Legislative Assembly - 2024**
Name of constituency : **168- Srikalahasti Assembly Constituency**

I Madhusudhan Reddy Biyyapu (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Case**

| Si No Name of Court | Case No and Dated | Status of cases(s) | Section(s) of Acts concerned and brief Descriptions of offences(S) |
|---|---|---|---|
| 1. Hon'ble AJCJ Court, Srikalahasti. | C.C.No.661 of 2022 Dated 02.03.2017 | Pending Trial | Under Sections 341, 153-A, 290 r/w.34 I.P.C. Wrongful restraint, Promoting enmity between different groups on grounds of religion, race, place of birth, residence, language, etc., and doing acts prejudicial to maintenance of harmony and Public nuisance with common intention. |
| 2 Hon'ble XLII A.C.M.M. Court at Bangalore City | C.C.No.8013 /2022 Dated 22.11.2017 | Pending Trial | Under Section 138 of N.I.Act. Dishonor of cheque |

**B) Details about Cases of Conviction for criminal offences**

| SI.NO | Name of Court & Date(s) of order(s) | Description of offences (S) & Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

* In the Case of election to Council of election to Legislative Council by MLAs, Mention the election concerned in place of name of constituency.

Sd/- xxxxxx
**Madhusudhan Reddy Biyyapu**